ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 287 | పేజీలు: 6 | వెల: రూ.3/- | సోమవారం 26 జనవరి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# వికసించిన పద్మాలు!

131 మందికి పౌర పురస్కారాలు.. ఐదుగురికి పద్మవిభూషణ్

13 మందికి పద్మభూషణ్ ప్రకటన.. 113 మందికి పద్మశ్రీ అవార్డులు

ఆంధ్ర నుంచి నలుగురు కైవశం.. తెలంగాణ నుంచి ఏడుగురికి దక్కిన

సినీ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్ లకు 'పద్మ శ్రీ

కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికి పద్మ పురస్కారాల ప్రకటన

వివిధ రంగాలకు చెందిన 113 మంది ప్రముఖులకు పద్మశ్రీ అవార్డులు

తెలుగు రాష్ట్రాల నుంచి మురళీ మోహన్, దీపికా రెడ్డి, గద్దె రాజేంద్ర ప్రసాద్‌లకు పురస్కారం

మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్, రామారెడ్డి మామిడిలకు గౌరవం

క్రీడాకారులు రోహిత్ శర్మ, హర్మన్‌ప్రీత్ కౌర్‌లకు పద్మశ్రీ





**హైదరాబాద్, జనవరి 26 (ప్రభాత ఉదయం)**

ప్రముఖ సినీ నటులు, నటకిరీటి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, సీనియర్ నటుడు, మాజీ ఎంపీ మాగంటి మురళీ మోహన్‌లకు ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ పురస్కారం లభించింది. కళారంగంలో వారు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం వారిని ఈ అత్యున్నత పౌర పురస్కారంతో గౌరవించింది. 2026 సంవత్సరానికి గాను గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ శనివారం రాత్రి పద్మ పురస్కారాల జాబితాను విడుదల చేసింది.

ఈ ఏడాది మొత్తం 131 మందిని పద్మ అవార్డులు వరించాయి. ఇందులో 5 పద్మ విభూషణ్, 13 పద్మ భూషణ్, 113 పద్మశ్రీ పురస్కారాలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు ప్రముఖులు ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి రాజేంద్ర ప్రసాద్, మురళీ మోహన్‌లతో పాటు, మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (కళలు), వెంపటి కుటుంబ శాస్త్రి (సాహిత్యం, విద్య)లకు పద్మశ్రీ లభించింది. తెలంగాణ నుంచి చంద్రమౌళి గడ్డమనుగు (సైన్స్ అండ్ ఇంజనీరింగ్), దీపికా రెడ్డి (కళలు), గూడూరు వెంకట్ రావు (వైద్యం) సహా పలువురు ఈ గౌరవాన్ని అందుకున్నారు.

కళలు, సామాజిక సేవ, సైన్స్, వాణిజ్యం, వైద్యం, విద్య వంటి వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ఏటా ఈ పురస్కారాలను అందజేస్తారు. ఈసారి అవార్డు గ్రహీతలలో 19 మంది మహిళలు, 6 మంది విదేశీ/ఎన్‌ఆర్‌ఐలు ఉండగా, 16 మందికి మరణానంతరం ఈ గౌరవం దక్కింది. ఈ పురస్కారాలను మార్చి లేదా ఏప్రిల్ నెలలో



### బదిలీలపై డిప్యూటీ సీఎంని కలిసిన
# పవర్ ఎంప్లాయిస్ జేఏసీ

**హైదరాబాద్, జనవరి 25(ప్రభాత ఉదయం)**

విద్యుత్ డిస్కంలలో జనరల్ ట్రాన్స్ఫర్స్ కి సంబంధించి మేనేజ్మెంట్ తీసుకున్న ఏకపక్ష నిర్ణయాల పై తమ అసంతృప్తిని ప్రజా భవన్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి పవర్ ఎంప్లాయిస్ జేఏసీ విన్నవించారు. విద్యుత్ శాఖలో జనరల్ ట్రాన్స్ఫర్స్ మే లేదా జూన్ నెలలో చేయాలని, ఆర్టిసన్లకు గ్రేడ్ అప్గ్రేడేషన్ చేయాలని, డిస్కం సీఎండీలకు , విద్యుత్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కి డిసెంబర్ 30 తేదీన న రిప్రజెంటేషన్ ద్వారా కోరడమైనది అయినప్పటికీ డిస్కం మేనేజ్మెంట్ జనవరి 20వ తేదీన జనరల్ ట్రాన్స్ఫర్స్ ఇవ్వాలని నిర్ణయించి గైడ్లైన్స్ ఏకపక్షంగా ఇచ్చారు. దీనిపైన జేఏసీ నిరసన వ్యక్తం చేస్తూ ఈనెల 23 తేదీన స్పెషల్ చీఫ్ సెక్రటరీ , డిస్కం సీఎండీలకు రిప్రజెంటేషన్ ద్వారా బదిలీలపై జేఏసీతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని కోరడమైనది. ఉద్యోగుల పిల్లలకు వార్షిక పరీక్షల సమయము , వేసవిలో నిరంతర విద్యుత్ సరఫరా కు చేయవలసిన పనుల కారణంగా జనవరిలో జనరల్ ట్రాన్స్ఫర్స్ పై పునరాలోచించాలని కోరారు.కానీ మేనేజ్మెంట్ నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో ఈనెల 24వ తేదీన జేఏసీ మీటింగ్ లో జనరల్ ట్రాన్స్ఫర్స్ విషయంలో మేనేజ్మెంట్ మొండి వైఖరికి నిరసనగా మింట్ కాంపౌండ్ లో మరో జేఏసీతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది.

రెండు జేఏసీలు కలిసి తదుపరి కార్యాచరణ నిర్ణయించడానికి ముందు ఉపముఖ్యమంత్రి కి కలిసి జనరల్ ట్రాన్స్ఫర్స్ విషయంలో జేఏసీల ఒపీనియన్ ను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. అందుకు డిప్యూటీ సీఎం,

### నాంపల్లి అగ్నిప్రమాద ఘటనలో
# ఐదు మృతదేహాలు లభ్యం

ఒక్కో కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం

షాపు యజమాని నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని ప్రాథమిక నిర్ధారణ

బాధ్యులపై కఠిన చర్యలు తప్పవన్న మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, జనవరి 26 (ప్రభాత ఉదయం)**

హైదరాబాద్‌లోని నాంపల్లిలో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఈ ఘటన అత్యంత దురదృష్టకరమని, ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం తనను

..మిగతా 2లో



# టీవీకే పార్టీ ఎన్నికల గుర్తు 'విజిల్'ను ఆవిష్కరించిన విజయ్



టీవీకే పార్టీకి విజిల్ గుర్తు కేటాయించిన ఎన్నికల సంఘం

నేడు మహాబలిపురంలో కార్యకర్తల సమావేశం

సమర శంఖం పూరించిన 'దళపతి' విజయ్

**చెన్నై జనవరి 26 (ప్రభాత ఉదయం)**

తమిళనాడు రాజకీయాల్లో తనదైన ముద్ర వేసేందుకు సిద్ధమైన నటుడు విజయ్, తన పార్టీ 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) ఎన్నికల గుర్తు 'విజిల్'ను ఆవిష్కరించారు. 2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా, అధికార డీఎంకే, ప్రతిపక్ష ఏఐఏడీఎంకేలపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

చెన్నై సమీపంలోని మహాబలీపురంలో ఆదివారం జరిగిన పార్టీ కార్యకర్తల భారీ సమావేశంలో విజయ్ ఈ గుర్తును ప్రకటించారు. వేదికపై స్వయంగా విజిల్ వేసి, రాబోయే ఎన్నికల సమరానికి సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత డీఎంకే పాలనను 'దుష్ట శక్తి' అని, గత ఏఐఏడీఎంకే ప్రభుత్వాన్ని 'అవినీతి శక్తి' అని అభివర్ణించారు. "ఈ దుష్ట శక్తి గానీ, ఆ అవినీతి శక్తి గానీ తమిళనాడును పాలించడానికి వీల్లేదు. దానిని ఎదుర్కొనే ధైర్యం టీవీకేకు మాత్రమే ఉంది" అని స్పష్టం చేశారు.రెండు ద్రావిడ పార్టీలు బీజేపీకి లొంగిపోయాయని విజయ్ ఆరోపించారు. ఏఐఏడీఎంకే

..మిగతా 2లో

### 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ
# గణతంత్ర సందేశం



**హైదరాబాద్, జనవరి 26 (ప్రభాత ఉదయం)**

ప్రధాని నరేంద్ర మోదీ ఈరోజు (ఆదివారం) తన రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 130వ ఎపిసోడ్‌లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన గణతంత్ర దినోత్సవం, భారత రాజ్యాంగం, ఎన్నికల ప్రక్రియల మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని వివరించారు. జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిందనే విషయాన్ని గుర్తుచేస్తూ, ఆ రోజు రాజ్యాంగ నిర్మాతల త్యాగాలను స్మరించుకునేందుకు ఒక గొప్ప అవకాశమని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

జనవరి 25న జరుపుకునే 'జాతీయ ఓటర్ల దినోత్సవం' ప్రాముఖ్యతను వివరిస్తూ, భారత ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటరు కీలక పాత్ర పోషిస్తారని, ఓటరే ప్రజాస్వామ్యానికి ఆత్మ వంటివారని మోదీ అభివర్ణించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వేయడం కేవలం ఒక హక్కు మాత్రమే కాదని, అది ప్రతి పౌరుడి బాధ్యత అని ప్రధాని చెప్పారు. ముఖ్యంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ఎవరైనా యువతీయువకులు మొదటిసారి ఓటు వేస్తున్నప్పుడు, వారు ఇరుగుపొరుగు

..మిగతా 2లో



# ఈ శకం మహిళలదే

దేశ ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర.. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

ప్రజల సహకారం.. దేశ ప్రగతికి సోపానం

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రకటన

2లో..

రిపబ్లిక్ డే సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగం

### సింగరేణి స్కామ్‌లో
# సీఎం రేవంత్ సూత్రధారి

హరీశ్ రావు సంచలన ఆరోపణలు

సింగరేణిలో భారీ అవినీతి జరిగిందన్న హరీశ్ రావు

సీఎం రేవంత్ సూత్రధారని, ఆయన బావమరిది లబ్ధిదారుడని ఆరోపణ

సైట్ విజిట్ సర్టిఫికెట్ టెండర్లను రద్దు చేసి, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్

సింగరేణి లాభాలను దాచిపెట్టి కార్మికుల బోనస్ తగ్గించారని విమర్శ

అవినీతిపై కేంద్రం మౌనం వీడాలని, బీజేపీ-కాంగ్రెస్ కుమ్మక్కయ్యాయని ఆరోపణ



**హైదరాబాద్, జనవరి 26 (ప్రభాత ఉదయం)**

సింగరేణి కాలరీస్‌లో భారీ అవినీతి జరిగిందని, దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. 'సైట్ విజిట్ సర్టిఫికెట్' నిబంధనతో జారీ చేసిన టెండర్లన్నింటినీ తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ కుంభకోణంపై

..మిగతా 3లో

# వికసించిన పద్మాలు!

మొదటి పేజీ తరువాయి...

రాష్ట్రపతి భవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ప్రదానం చేస్తారు.

1. రాజేంద్ర ప్రసాద్ - వైద్యం - ఉత్తర ప్రదేశ్
2. అనిల్ కుమార్ రస్తోగి - కళలు - ఉత్తర ప్రదేశ్
3. అంకే గౌడ ఎం. - సామాజిక సేవ - కర్ణాటక
4. ఆర్మిడా ఫెర్నాండెజ్ - వైద్యం - మహారాష్ట్ర
5. అరవింద్ వైద్య - కళలు - గుజరాత్
6. అశోక్ ఖాడే - వాణిజ్యం, పరిశ్రమలు - మహారాష్ట్ర
7. అశోక్ కుమార్ సింగ్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - ఉత్తర ప్రదేశ్
8. అశోక్ కుమార్ హల్దార్ - సాహిత్యం, విద్య - పశ్చిమ బెంగాల్
9. బల్దేవ్ సింగ్ - క్రీడలు - పంజాబ్
10. భగవాన్‌దాస్ రైక్వార్ - క్రీడలు - మధ్యప్రదేశ్
11. భరత్ సింగ్ భారతి - కళలు - బీహార్
12. భిక్ల్యా లడక్యా ధిందా - కళలు - మహారాష్ట్ర
13. బిశ్వ బంధు (మరణానంతరం) - కళలు - బీహార్
14. బ్రిజ్ లాల్ భట్ - సామాజిక సేవ - జమ్మూ మరియు కాశ్మీర్
15. బుద్ధ రష్మి మణి - ఇతరాలు (పురావస్తు శాస్త్రం) - ఉత్తర ప్రదేశ్
16. డాక్టర్ బుధ్రి తాటి - సామాజిక సేవ - ఛత్తీస్‌గఢ్
17. చంద్రమౌళి గడ్డమనుగు - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తెలంగాణ
18. చరణ్ హెంబ్రామ్ - సాహిత్యం, విద్య - ఒడిశా
19. చిరంజీ లాల్ యాదవ్ - కళలు - ఉత్తర ప్రదేశ్
20. దీపికా రెడ్డి - కళలు - తెలంగాణ
21. ధార్మిక్‌లాల్ చునీలాల్ పాండ్యా - కళలు - గుజరాత్
22. గద్దె బాబు రాజేంద్ర ప్రసాద్ - కళలు - ఆంధ్ర ప్రదేశ్
23. గఫ్రుద్దీన్ మేవాతి జోగి - కళలు - రాజస్థాన్
24. గంభీర్ సింగ్ యోన్‌జోన్ - సాహిత్యం, విద్య - పశ్చిమ బెంగాల్
25. గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (మరణానంతరం) - కళలు - ఆంధ్ర ప్రదేశ్
26. గాయత్రి బాలసుబ్రమణియన్, రంజని బాలసుబ్రమణియన్ (ద్వయం) - కళలు - తమిళనాడు
27. గోపాల్ జీ త్రివేది - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - బీహార్
28. గూడూరు వెంకట్ రావు - వైద్యం - తెలంగాణ
29. హెచ్.వి. హండే - వైద్యం - తమిళనాడు
30. హాలీ వార్ - సామాజిక సేవ - మేఘాలయ
31. హరి మాధబ్ ముఖోపాధ్యాయ (మరణానంతరం) - కళలు - పశ్చిమ బెంగాల్
32. హరిచరణ్ సైకియా - కళలు - అస్సాం
33. హర్మన్‌ప్రీత్ కౌర్ భుల్లర్ - క్రీడలు - పంజాబ్
34. ఇందర్‌జిత్ సింగ్ సిద్ధూ - సామాజిక సేవ - చండీగఢ్
35. జనార్ధన్ బాపురావ్ బోథే - సామాజిక సేవ - మహారాష్ట్ర
36. జోగేష్ దేవిరి - ఇతరాలు (వ్యవసాయం) - అస్సాం
37. జుజెర్ వాసి - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - మహారాష్ట్ర
38. జ్యోతిష్ దేబ్‌నాథ్ - కళలు - పశ్చిమ బెంగాల్
39. కె. పజనివేల్ - క్రీడలు - పుదుచ్చేరి
40. కె. రామసామి - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తమిళనాడు
41. కె. విజయ్ కుమార్ - సివిల్ సర్వీస్ - తమిళనాడు
42. కబీంద్ర పుర్కాయస్థ (మరణానంతరం) - పబ్లిక్ అఫైర్స్ - అస్సాం
43. కైలాష్ చంద్ర పంత్ - సాహిత్యం, విద్య - మధ్యప్రదేశ్
44. కళామండలం విమల మీనన్ - కళలు - కేరళ
45. కేవల్ కృష్ణన్ థక్రాల్ - వైద్యం - ఉత్తర ప్రదేశ్
46. ఖేమ్ రాజ్ సుంద్రియాల్ - కళలు - హర్యానా
47. కొల్లకల్ దేవకి అమ్మ జి - సామాజిక సేవ - కేరళ
48. కృష్ణమూర్తి బాలసుబ్రమణియన్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తెలంగాణ
49. కుమార్ బోస్ - కళలు - పశ్చిమ బెంగాల్
50. కుమారసామి తంగరాజ్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తెలంగాణ
51. ప్రొఫెసర్ (డా.) లార్స్-క్రిస్టియన్ కోచ్ - కళలు - జర్మనీ
52. లియుడ్మిలా విక్టోరోవ్నా ఖోఖ్లోవా - సాహిత్యం, విద్య - రష్యా
53. మాధవన్ రంగనాథన్ - కళలు - మహారాష్ట్ర
54. మాగంటి మురళీ మోహన్ - కళలు - ఆంధ్ర ప్రదేశ్
55. మహేంద్ర కుమార్ మిశ్రా - సాహిత్యం, విద్య - ఒడిశా
56. మహేంద్ర నాథ్ రాయ్ - సాహిత్యం, విద్య - పశ్చిమ బెంగాల్
57. మామిడాల జగదీశ్ కుమార్ - సాహిత్యం, విద్య - ఢిల్లీ
58. మంగళా కపూర్ - సాహిత్యం, విద్య - ఉత్తర ప్రదేశ్
59. మీర్ హాజీభాయ్ కసంభాయ్ - కళలు - గుజరాత్
60. మోహన్ నగర్ - సామాజిక సేవ - మధ్యప్రదేశ్
61. నారాయణ్ వ్యాస్ - ఇతరాలు (పురావస్తు శాస్త్రం) - మధ్యప్రదేశ్



62. నరేష్ చంద్ర దేవ్ వర్మ - సాహిత్యం, విద్య - త్రిపుర
63. నీలేష్ వినోద్‌చంద్ర మాండ్లేవాలా - సామాజిక సేవ - గుజరాత్
64. నురుద్దీన్ అహ్మద్ - కళలు - అస్సాం
65. ఓతువార్ తిరుత్తణి స్వామినాథన్ - కళలు - తమిళనాడు
66. డాక్టర్ పద్మ గుర్మెట్ - వైద్యం - లడఖ్
67. పల్కొండ విజయ్ ఆనంద్ రెడ్డి - వైద్యం - తెలంగాణ
68. పోఖిలా లెక్తేపి - కళలు - అస్సాం
69. డాక్టర్ ప్రభాకర్ బసవప్రభు కోరే - సాహిత్యం, విద్య - కర్ణాటక
70. ప్రతీక్ శర్మ - వైద్యం - యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
71. ప్రవీణ్ కుమార్ - క్రీడలు - ఉత్తర ప్రదేశ్
72. ప్రేమ్ లాల్ గౌతమ్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - హిమాచల్ ప్రదేశ్
73. ప్రొసెన్‌జిత్ ఛటర్జీ - కళలు - పశ్చిమ బెంగాల్
74. డాక్టర్ పుణ్ణియమూర్తి నటేశన్ - వైద్యం - తమిళనాడు
75. ఆర్. కృష్ణన్ (మరణానంతరం) - కళలు - తమిళనాడు
76. ఆర్.వి.ఎస్. మణి - సివిల్ సర్వీస్ - ఢిల్లీ
77. రబిలాల్ తుడు - సాహిత్యం, విద్య - పశ్చిమ బెంగాల్
78. రఘుపత్ సింగ్ (మరణానంతరం) - ఇతరాలు (వ్యవసాయం) - ఉత్తర ప్రదేశ్
79. రఘువీర్ తుకారాం ఖేడ్కర్ - కళలు - మహారాష్ట్ర
80. రాజస్తపతి కాళియప్ప గౌండర్ - కళలు - తమిళనాడు
81. రాజేంద్ర ప్రసాద్ - వైద్యం - ఉత్తర ప్రదేశ్
82. రామారెడ్డి మామిడి (మరణానంతరం) - ఇతరాలు (పశుసంవర్ధన) - తెలంగాణ
83. రామమూర్తి శ్రీధర్ - ఇతరాలు (రేడియో ప్రసారాలు) - ఢిల్లీ
84. రామచంద్ర గోడ్‌బోలే, సునీత గోడ్‌బోలే (ద్వయం) - వైద్యం - ఛత్తీస్‌గఢ్
85. రతిలాల్ బోరిసాగర్ - సాహిత్యం, విద్య - గుజరాత్
86. రోహిత్ శర్మ - క్రీడలు - మహారాష్ట్ర
87. ఎస్.జి. సుశీలమ్మ - సామాజిక సేవ - కర్ణాటక
88. సంగ్యుసంగ్ ఎస్. పోంగెనర్ - కళలు - నాగాలాండ్
89. సంత్ నిరంజన్ దాస్ - ఇతరాలు (ఆధ్యాత్మికత) - పంజాబ్
90. శరత్ కుమార్ పాత్ర - కళలు - ఒడిశా
91. సరోజ్ మండల్ - వైద్యం - పశ్చిమ బెంగాల్
92. సతీష్ షా (మరణానంతరం) - కళలు - మహారాష్ట్ర
93. సత్యనారాయణ్ నువాల్ - వాణిజ్యం, పరిశ్రమలు - మహారాష్ట్ర
94. సవితా పునియా - క్రీడలు - హర్యానా
95. ప్రొఫెసర్ షఫీ షౌక్ - సాహిత్యం, విద్య - జమ్మూ మరియు కాశ్మీర్
96. శశి శేఖర్ వెంపటి - సాహిత్యం, విద్య - కర్ణాటక
97. శ్రీరంగ్ దేవాబా లాడ్ - ఇతరాలు (వ్యవసాయం) - మహారాష్ట్ర
98. శుభా వెంకటేశ అయ్యంగార్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - కర్ణాటక
99. శ్యామ్ సుందర్ - వైద్యం - ఉత్తర ప్రదేశ్
100. సిమాంచల్ పాత్రో - కళలు - ఒడిశా
101. శివశంకరి - సాహిత్యం, విద్య - తమిళనాడు
102. డాక్టర్ సురేష్ హనగవాడి - వైద్యం - కర్ణాటక
103. స్వామి బ్రహ్మదేవ్ జీ మహారాజ్ - సామాజిక సేవ - రాజస్థాన్
104. టి.టి. జగన్నాథన్ (మరణానంతరం) - వాణిజ్యం, పరిశ్రమలు - కర్ణాటక
105. తగా రామ్ భీల్ - కళలు - రాజస్థాన్
106. తరుణ్ భట్టాచార్య - కళలు - పశ్చిమ బెంగాల్
107. టెచి గుబిన్ - సామాజిక సేవ - అరుణాచల్ ప్రదేశ్
108. తిరువారూర్ భక్తవత్సలం - కళలు - తమిళనాడు
109. తృప్తి ముఖర్జీ - కళలు - పశ్చిమ బెంగాల్
110. వీళినాథన్ కామకోటి - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తమిళనాడు
111. వెంపటి కుటుంబ శాస్త్రి - సాహిత్యం, విద్య - ఆంధ్ర ప్రదేశ్
112. వ్లాదిమిర్ మెస్త్విరిష్విలి (మరణానంతరం) - క్రీడలు - జార్జియా
113. యుమ్నమ్ జాత్రా సింగ్ (మరణానంతరం) - కళలు - మణిపూర్

## 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ

# గణతంత్ర సందేశం

మొదటి పేజీ తరువాయి...

వారితో కలసి స్వీట్లు పంచుకోవాలని పిలుపునిచ్చారు. 2016 జనవరిలో యువత కోసం 'స్టార్టప్ ఇండియా' ప్రయాణాన్ని ప్రారంభించినట్లు ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు.

నాడు చిన్నదిగా మొదలైన ఆ ప్రయత్నం, నేడు భారతదేశాన్ని ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్‌గా తీర్చిదిద్దిందని ప్రధాని పేర్కొన్నారు.

ఏఐ (ఏఐ), అంతరిక్షం, అణుశక్తి, సెమీకండక్టర్లు, గ్రీన్ హైడ్రోజన్, బయోటెక్నాలజీ తదితర అత్యాధునిక రంగాల్లో భారతీయ స్టార్టప్‌లు సత్తా చాటుతున్నాయని అన్నారు. ఈ ప్రగతిలో యువత ఎంపికలు, ఆవిష్కరణలే కీలకమని పేర్కొన్నారు. భారతీయ ఉత్పత్తులంటేనే 'అత్యుత్తమ నాణ్యత' అనే గుర్తింపు రావాలని ఆకాంక్షించారు. దేశంలోని యువ పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలకు సెల్యూట్ చేస్తూ, నవకల్పనలతో పాటు బలమైన ప్రజాస్వామ్య భాగస్వామ్యం వైపు అడుగులు వేయాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

# ఈ శకం మహిళలదే

**హైదరాబాద్, జనవరి 26 (ప్రభాత ఉదయం)**

భారత 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, గత ఏడాది కాలంలో భారత్ సాధించిన అద్భుత విజయాలను ఆమె కొనియాడారు. ముఖ్యంగా దేశ ప్రగతిలో మహిళల పాత్రను, ఆర్థిక వృద్ధిని ఆమె తన ప్రసంగంలో ప్రముఖంగా ప్రస్తావించారు. జనవరి 26, 1950న మన రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును గుర్తుచేసుకుంటూ, భారతదేశం బానిసత్వం నుండి విముక్తి పొంది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య గణతంత్రంగా ఆవిర్భవించిందని రాష్ట్రపతి అన్నారు. రాజ్యాంగంలోని న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం అనే ఆదర్శాలే మన దేశ పునాదులని ఆమె తెలిపారు.

**వందేమాతరం**

వందేమాతరం గీత విశిష్టతను వివరిస్తూ.. బంకిం చంద్ర చటోపాధ్యాయ స్వరపరిచిన ఈ గీతం దేశ సాహిత్య జాతీయ ప్రార్థనగా మారిందని రాష్ట్రపతి అన్నారు. తమిళ కవి సుబ్రమణ్య భారతి ఈ గీతాన్ని ఎలా ప్రాచుర్యంలోకి తెచ్చారో గుర్తుచేశారు. అలాగే పరాక్రమ్ దివస్ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశభక్తిని, ఆయన నినాదం జై హింద్ స్ఫూర్తిని యువత పుణికిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.

**రికార్డులు సృష్టిస్తున్న మహిళలు**

దేశ అభివృద్ధికి సాధికారత కలిగిన మహిళలు అత్యంత అవసరమని రాష్ట్రపతి నొక్కి చెప్పారు. 57 కోట్ల జన్ ధన్ ఖాతాలలో 56 శాతం మహిళలవేనని, 10 కోట్లకు పైగా మహిళా స్వయం సహాయక సంఘాలు దేశాభివృద్ధిలో భాగస్వాములవుతున్నాయని తెలిపారు. మహిళా క్రికెట్ జట్టు ఐసీసీ ప్రపంచ కప్ గెలవడాన్ని, చదరంగంలో సాధించిన విజయాలను ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ చట్టం దేశంలోని మహిళలను మరింత శక్తివంతం చేస్తుందని, పంచాయతీ రాజ్ సంస్థల్లో ఇప్పటికే 46శాతం మహిళా ప్రాతినిధ్యం ఉండటం గర్వకారణమని అన్నారు.

**ప్రపంచంలోనే వేగవంతమైన ఆర్థిక వ్యవస్థ**

ప్రపంచ దేశాల్లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారతదేశం స్థిరమైన ఆర్థిక వృద్ధిని సాధిస్తోందని రాష్ట్రపతి హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే భారత్ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. సేంద్రీయ వ్యవసాయం, స్టార్టప్‌లు, ఆవిష్కరణలు దేశ భవిష్యత్తుకు కీలక స్తంభాలని ఆమె అభివర్ణించారు.

**ప్రజల సహకారం.. దేశ ప్రగతికి సోపానం**

దేశ సరిహద్దులను కాపాడే సైనికులు, అంతర్గత భద్రతను పర్యవేక్షించే పోలీసులు, ఆహారాన్ని అందించే రైతులు, పౌరుల ఆరోగ్యం కోసం అహర్నిశలు శ్రమించే వైద్యులు, నర్సుల సేవలను రాష్ట్రపతి కొనియాడారు. విదేశాల్లో ఉన్న భారతీయులు కూడా దేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా పెంచుతున్నారని ప్రశంసించారు. స్వావలంబన, ప్రగతిశీల భారతదేశం కోసం మనమందరం ఐక్యతతో, సమిష్టి సంకల్పంతో పనిచేయాలి అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు.



## నాంపల్లి అగ్నిప్రమాద ఘటనలో

# ఐదు మృతదేహాలు లభ్యం

మొదటి పేజీ తరువాయి...

తీవ్రంగా కలచివేసిందని ఆయన విచారం వ్యక్తం చేశారు.

నిన్న నాంపల్లి స్టేషన్ రోడ్డులోని బచ్చా క్యాజిల్ ఫర్నిచర్ మాల్‌లో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ప్రకటించిన నష్టపరిహారాన్ని తక్షణమే అందించేలా చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందనకు మంత్రి పొంగులేటి ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, అగ్నిమాపక భద్రతా నిబంధనలను కఠినంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

మృతుల కుటుంబాలకు రూ.5లక్షల పరిహారం : అగ్నిప్రమాద బాధితులకు ప్రభుత్వం రూ.5లక్షల చొప్పున పరిహారం ప్రకటించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అగ్నిప్రమాదం అత్యంత దురదృష్టకరమని, ఘటనలో ఐదుగురు మరణించడం బాధాకరమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఫర్నీచర్ దుకాణం యజమాని నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని ఆయన తెలిపారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు.

బాధితుల బంధువులు ఆందోళన : అంతకుముందు భవనంలో చిక్కుకుపోయిన తమ వారి ఆచూకీ చెప్పాలంటూ ఐదుగురు బాధితుల బంధువులు ఆందోళనకు దిగారు. ఓ దశలో వారు గోడ పగులగొట్టి లోనికి వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు, అధికారులు వారిని అతికష్టంగా నిలువరించి నచ్చచెప్పారు. సెల్లార్‌లో దట్టంగా పొగ వ్యాపించడంతో సహాయచర్యలకు ఆటంకం కలుగుతోందని వివరించారు. మరోవైపు నిన్నటి నుంచి మంటలతో భవనం దృఢత్వంపై అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. భవనం దృఢత్వాన్ని పరిశీలించేందుకు ఘటనాస్థలికి జేఎన్టీయూ ఇంజినీరింగ్ బృందం రానుంది. వారు భవనాన్ని తనిఖీ చేసి నివేదిక ఇవ్వనున్నారు.

ప్రమాద తీవ్రత పెరగడానికి కారణం అదేనా : ఫర్నీచర్ షాప్ యాజమానికి భవనంలోని రెండు సెల్లార్లలో భారీగా ఫర్నిచర్‌ను నిల్వ ఉంచడం వలన ప్రమాదం తీవ్రత పెరిగిపోయిందని పోలీసులు, ఫైర్ సెఫ్టీ అధికారులు భావిస్తున్నారు. పార్కింగ్ కోసం ఉపయోగించాల్సిన సెల్లార్లలో ఫర్నిచర్ ఎందుకు నిల్వచేయాల్సి వచ్చింది ఇందుకు అనుమతి ఉందా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. భవనం సెల్లార్‌లో మంటలు ఎలా వ్యాపించాయి కారణాలేంటి? అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిబంధనలు పాటించకపోవడం వల్లనే ఇలాంటి ప్రమాద ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అగ్నిమాపక దళం డీజీ విక్రమ్‌మాన్ సింగ్ తెలిపారు.

"నిబంధనలు పాటించకపోవడం వల్లనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతాయి. తమ సిబ్బంది తనిఖీలు నిర్వహించినప్పుడు మాత్రమే నిబంధనలు పాటించి, ఆ తర్వాత మాత్రం అక్రమదందా సాగిస్తున్నారు. భవనాల్లోని సెల్లార్ భాగాన్ని కేవలం పార్కింగ్ అవసరాలకు మాత్రమే వాడుకోకుండా ఇలా వ్యాపారాలకు వినియోగించడం వల్లే సమస్య పెద్దదవుతోంది"- విక్రమ్‌మాన్ సింగ్, అగ్నిమాపక దళం డైరెక్టర్

"ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం చేశాం, మృతదేహాలను ఉస్మానియా ఆసుపత్రిలో పంచానామా చేశాక బాధితుల కుటుంబాలకు అప్పగిస్తాం. అగ్నిమాపకశాఖ నుంచి నివేదిక వచ్చిన అనంతరం న్యాయవిచారణ తీసుకుని తదుపరి విచారణ చేపడతాం. నిబంధనలు ఉల్లంఘించడం వల్లే ప్రమాదం జరిగినట్లుగా ప్రాథమికంగా అంచనా వేస్తున్నాం"- శిల్పవల్లి, డీసీపీ

నాంపల్లి ప్రమాదంపై మంత్రి పొన్నం దిగ్భ్రాంతి : నాంపల్లి స్టేషన్ రోడ్డులోని ఫర్నిచర్ షాప్‌లో జరిగిన అగ్ని ప్రమాదంపై హైదరాబాద్ ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన వారికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. అగ్ని ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని పొన్నం ప్రకటించారు. ఫైర్ సేఫ్టీ కి సంబంధించి నిబంధనలు పాటించకుండా ఘటనకు కారణమైన షాపు యజమానిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పోలీస్ అధికారులను ఆయన ఆదేశించారు. భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు జరగకుండా జీహెచ్ఎంసీ,పోలీస్, రెవెన్యూ , హైడ్రా అధికారులు సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించని భవనాలు ఉంటే పిర్యాదు చేయాలని కోరారు.

# బదిలీలపై డిప్యూటీ సీఎంని కలిసిన పవర్ ఎంప్లాయిస్ జేఏసీ

మొదటి పేజీ తరువాయి...

విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించి జనరల్ ట్రాన్స్ఫర్ విషయంలో యాజమాన్యంతో ఈరోజే మాట్లాడి ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రి ని కలిసిన వారిలో జీఏసీ ఛైర్మన్ సాయిబాబు, కో ఛైర్మన్ రత్నాకర్ రావు, జేఏసీ నాయకులు తాజుద్దీన్ బాబా, మేడి రమేష్, భూపాల్ రెడ్డి, పవన్, మహేష్ ఉన్నారు.

# టీవీకే పార్టీ ఎన్నికల గుర్తు 'విజిల్'ను ఆవిష్కరించిన విజయ్

మొదటి పేజీ తరువాయి...

బహిరంగంగా లొంగిపోతే, డీఎంకే పరోక్షంగా లొంగిపోయిందని విమర్శించారు. "మేము ఎవరి ఒత్తిడికీ తలొగ్గం. ఈ ముఖం చూస్తే ఒత్తిడికి లొంగేలా ఉందా?" అని ప్రశ్నించి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు.

"2026 ఎన్నికలు కేవలం ఎన్నికలు కావు, అదొక ప్రజాస్వామ్య యుద్ధం. ఈ యుద్ధానికి మీరే నాయకులు, మీరే కమాండర్లు" అని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. సినిమా కెరీర్ పరంగా ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడు ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజలను, ఈ నేలను కాపాడటమే తన లక్ష్యమని విజయ్ ఉద్ఘాటించారు. ఎన్నికల సంఘం ఇటీవల టీవీకేకు 'విసిల్' గుర్తును కేటాయించిన విషయం తెలిసిందే.

# యువత క్రీడలలో నిరంతరం పాల్గొనాలి

## ముదిరాజ్ సంఘం రాష్ట్ర చైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్



టాస్ వేసి కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బి జ్ఞానేశ్వర్ ముదిరాజ్, చిత్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజి రెడ్డి



కబడ్డీ లో తలపడుతున్న క్రీడాకారులు



వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

**బుద్వేల్, జనవరి 25 (ప్రభాత ఉదయం)**

యువత క్రీడలను నిరంతరం ప్రాక్టీసు చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ముదిరాజ్ కార్పోరేషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ బి. జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. గణతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకుని ఆది, సోమవారాలలో రాజేం ద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను ఆదివారం ఆయన సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజిరెడ్డి తో కలసి ప్రాంరంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ చాలా సంవత్సరాలుగా క్రీడాకారులను ప్రోత్సహిస్తు క్రీడాపోటీలను నిర్వహిస్తు వస్తుందని, ఇది శుభ పరిణామమన్నారు. క్రీడలు మానసిక ప్రశాంతత తో పాటు దేహ ధారుడ్యాన్ని పెంచి యువత ఆరోగ్యంగా ఉండటానికి దోహదపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయి క్రీడా కారులను ప్రోత్సహిం చడానికి సీఎం కప్ పోటీలను నిర్వహిస్తుందని, వాటిలో పాల్గొనాలనుకునే క్రీడా కారులు ఆన్ లైన్ లో తమ పేర్లను నమోదు చేసుకుని మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో పాల్గొనాలన్నారు. క్రీడాకారులకు ఎలాంటి ప్రోత్సాహం కావాలన్నా తాను దగ్గరుండి అం దజేస్తానన్నారు. రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షులు మంగలారం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్యామల గంగాధర్, క్రీడల కార్యదర్శి ఎం ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ, వాలీబాల్ పోటీలను ఓపెన్ టు ఆల్ పేరుతో నిర్వహిస్తుండగా 16 జట్లు పోటీలో పాల్గొంటున్నాయన్నారు. మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 10వేలు, ట్రోఫిని, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 5వేలు, ట్రోఫి ని అందజేయడం జరుగుతుందన్నారు. పాఠశాల స్థాయి విద్యార్థులకు నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలలో 14 జట్లు హాజరయ్యాయని, ఇందులో ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 5వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 3వేలు అందజేయడం జరుగుం దన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సీనియర్ సభ్యులు వి.లక్ష్మీనారాయణ, ఎస్. శ్యామ్ దాస్, ఎస్ జగదీశ్వర్, మాజీ అధ్యక్షులు ఎం ఎ నయీమ్, బి.పద్మారావు, పి.ఈశ్వర్, డాక్టర్ ఎస్ అమరేందర్,ఎం కె శ్యాంసన్, వేముల వెంకటేశం, ఎస్ వెంకటేశ్, ఎ.భీమయ్య, క్లబ్ పాలకమండలి సభ్యులు పి రవీందర్, మురళీమోహన్, ఈ శ్రీకాంత్, జస్వంత్, ఎం వినయ్ కుమార్, సాయి సందీప్, డి.నర్సింహ్మారాజు, హరినాథ్, లతో పాటు పీర్లగూడెం జంగయ్య. టి సుశీల్ కుమార్, ఎం పుష్పాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును వినియోగించుకోవడం పౌరులందరి బాధ్యత

### అదనపు కలెక్టర్ నర్సింగరావు

**గద్వాల ప్రతినిధి, జనవరి 25 (ప్రభాత ఉదయం)**

ప్రజాస్వామ్య దేశంలో 18 సంవత్సరాలు నిండితే ఓటరుగా నమోదు కాబడి, ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవడం పౌరులందరి బాధ్యత అని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు.16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉదయం ఐడిఓసి ఆవరణలో ఓటరు దినోత్సవ ర్యాలీని అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. పౌరులు, వివిధ శాఖల అధికారులతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఓటు ప్రాధాన్యతను తెలియజేసే ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. కలెక్టరేట్ నుంచి రైల్వే పైవంతెన మీదుగా అంబేద్కర్ చౌరస్తా అనంతరం కృష్ణవేణి చౌరస్తా వరకు ర్యాలీ చేరుకున్నాక అదనపు కలెక్టర్ ప్రసంగించారు. 1950 జనవరి 26న గణతంత్ర దేశంగా ఆవిర్భవించిన తర్వాత ప్రజలు తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి పౌరులందరికీ ఓటు హక్కును కల్పించడం జరిగిందన్నారు. విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలు కలిగిన, వివిధ వర్గాల ప్రజలతో వైవిధ్య భరితంగా ఉన్న మన దేశంలో దశాబ్దాలుగా ప్రజాస్వామ్య మనుగడకు ఓటు హక్కు కీలకంగా నిలుస్తోందన్నారు. ఓటరు దినోత్సవంతో యువత పెద్ద ఎత్తున ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకోవడానికి, ఓటు హక్కు విశిష్టతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవడానికి ఆస్కారం ఉందన్నారు. ఎన్నికల సమయంలో గ్రామీణ ప్రాంత ఓటర్లలో ఉన్నంత చైతన్యం నగర ప్రాంత వాసుల్లో లేకపోవడం బాధాకరమన్నారు. ఏ ఎన్నికల్లో నైనా ఓటింగ్ శాతం పెరగాలంటే ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు వేయడం అనేది ఎంతో ముఖ్యమని, మంచివారిని మన ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవడానికి అవకాశం ఉందన్నారు. ప్రజలకు సేవ చేసే అదృష్టం ఎవరికైనా ఉంటుందని యువత పెద్ద ఎత్తున ఎన్నికల్లో పోటీ చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రాజకీయం అంటే చాలామంది మనకెందుకని వెనకడుగు వేస్తుంటారని, కొంతమంది ఎన్నికల్లో పోటీ చేయడానికి డబ్బు లేదని కారణాలు చెబుతుంటారని, మంచి వాళ్ళు ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యేలా బాధ్యత కలిగిన పౌరులందరూ ఎన్నికల విధానంలో పాలుపంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఓటు హక్కుతో ప్రజాస్వామ్యయుతంగా ప్రభుత్వాలను ఎన్నుకోవడం మనకెంతో గర్వకారణమని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో రాష్ట్రంలోనే మన జిల్లా అత్యధిక ఓటింగ్ శాతంతో టాప్ 5 లో నిలిచిందన్నారు. ఇదే స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికల్లోను ప్రతి ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం అధికారులు ర్యాలీలో పాల్గొన్న వారందరితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి రమేష్ బాబు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, డివైఎస్ఓ కృష్ణయ్య, గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, ఇతర అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ

**గద్వాల ప్రతినిధి, జనవరి 25 (ప్రభాత ఉదయం)**

గద్వాల పట్టణ పరిధిలో గంట వీధి నందు రజక సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆదివారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి భూమి పూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే మాట్లాడుతూ... రూ.25 లక్షలు నిధులను కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్ శ్రీను ముదిరాజ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు, నాయకులు శంకర్, జయరాములు, కొత్త గణేష్, షాషా, రజక సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు రోడ్డు భద్రత పైన క్విజ్ పోటీలు

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 25(ప్రభాత ఉదయం):**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ఆదివారం జనగామ రవాణా శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో ని విద్యార్థులకు రోడ్డు భద్రతపైన అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా క్విజ్ కాంపిటీషన్ నిర్వహించి, పోటీలలో విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రవాణా శాఖ ఏఎంవిఐ శ్వేత, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మానవ గౌరవాన్ని కాపాడటం కోసం మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం









మానవ హారంలో పాల్గొన్న జమాతే ఈ ఇస్లామీ రాజేంద్రనగర్ శాఖ ప్రతినిధులు, పుర ప్రముఖులు

**బుద్వేల్, జనవరి 25 (ప్రభాత ఉదయం)**

మానవ గౌరవాన్ని కాపాడుదాం.. మాదక ద్రవ్యాలకు, సామాజిక దుష్ప్రవర్తనలకు దూరంగా ఉందాం.... అంటు జమాతే ఇ ఇస్లామీ హింద్ రాజేం ద్రనగర్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం ఉప్పర్పల్లి పిల్లర్ నెంబర్ 170 నుంచి పీడీపీ చౌరస్తా వరకు గల 215 పిల్లర్ వరకు మానవహారం నిర్వహించారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం, మత్తు పదార్థాల వాడకం వల్ల ఆరోగ్యాలు పాడవుతాయని, కుటుంబాలు చిన్నాభిన్నం అయిపోతాయని గుర్తు చేస్తు ప్లకార్డులు, బ్యానర్లను ప్రదర్శించారు. నగరంలో జరుగుతున్న అనేక నేరాల వెనుక మత్తు పదార్థాలు కారణంగా ఉంటున్నాయన్నారు. జనవరి 18 నుంచి 31 వరకు జమాతే ఇ ఇస్లామీ ఆధ్వర్యంలో పోలీసుల అనుమతులు తీసుకుని ఉచిత ఆరోగ్య శిభిరాలు, పిల్లల చేత ర్యాలీలు, కార్నర్ మీటింగ్ కు మానవ హారం లాంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజలలో అవగాహన పెంచుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇ ఇస్లామి ప్రతినిధులతో పాటు మజ్లిస్ నాయకులు సర్ఫరాజ్ సిద్ధిఖీ, రాజేంద్రనగర్ హ్యాపీహోమ్స్ కాలనీ కి చెందిన సుజాత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



పద్మశాలి పురం కేదారేశ్వర ఆలయంలో శివ మహా పూజ.

## ఘనంగా శివ మహా పడిపూజ

**రాజేంద్రనగర్,జనవరి25(ప్రభాత ఉదయం)**

మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలిపురం శ్రీ కేదారేశ్వరా దేవాలయంలో ఆదివారం గురు స్వామి బుగ్గయ్య ఆధ్వర్యంలో శివ మహాపూజ ఘనంగా నిర్వహించారు. ద్వాదశ జ్యోతిర్లింగం మహా పూజను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. శివ స్వాముల భజనలతో దేవాలయం ప్రాంగణం మారు మ్రోగింది.అనంతరం శివలింగాల మహాపూజ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురు స్వాములు శివ స్వాములు ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవించాలని సంకల్పం చేశారు. అన్నదాన ప్రభువు బండా రాజేష్ యాదవ్ ను శివ స్వాములు ఘనంగా సన్మానించారు. పూజ కార్యక్రమాలలో గుమ్మడి కుమార్, మహేష్, సరిత, శేఖర్, సత్యనారాయణ, శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి స్కామ్‌లో సీఎం రేవంత్ సూత్రధారి

**మొదటి పేజీ తరువాయి...**

జ్యుడీషియల్ లేదా సీబీఐ విచారణ జరపాలని కోరారు.

ఈ కుంభకోణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే సూత్రధారి అని, ఆయన బావమరిది సృజన్ రెడ్డి ప్రధాన లబ్ధిదారుడని హరీశ్ రావు ఆరోపించారు. నైనీ టెండర్‌ను రద్దు చేయడమే ఇందులో తీవ్ర అక్రమాలు జరిగాయనడానికి నిదర్శనమని అన్నారు. సీఎంకు సన్నిహితులైన కాంట్రాక్టర్లకు ప్రయోజనం చేకూర్చేందుకే టెండర్ నిబంధనలను మార్చారని విమర్శించారు.

జనవరి 2025లో ఎలాంటి సైట్ విజిట్ నిబంధన లేకుండా అంచనా వ్యయం కంటే 7 శాతం తక్కువకు ఖరారైన భూపాలపల్లి పనుల టెండర్లను, మూడు నెలల్లోనే మే 2025లో కొత్త నిబంధనలతో ఎందుకు జారీ చేశారని హరీశ్ రావు ప్రశ్నించారు. ఈ మార్పుల వల్ల పోటీ తగ్గి, సీఎం బంధువుకు చెందిన కంపెనీకి అంచనా కంటే ఎక్కువ ధరకు పనులు అప్పగించారని ఆరోపించారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానంతో మొదటి లబ్ధి పొందింది సృజన్ రెడ్డికి చెందిన 'శోధా కన్‌స్ట్రక్షన్స్' అని ఆయన పేర్కొన్నారు.

అవినీతిపై సూటిగా సమాధానం చెప్పకుండా, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంబంధం లేని పత్రాలు చూపి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని హరీశ్ రావు విమర్శించారు. కుంభకోణానికి బాధ్యులెవరు, ఎంత నష్టం వాటిల్లింది, ఎవరు లబ్ధి పొందారనే మూడు ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. సింగరేణికి వచ్చిన సుమారు రూ. 6,900 కోట్ల లాభాలను కాంగ్రెస్ ప్రభుత్వం దాచిపెట్టి, కార్మికుల బోనస్‌ను తగ్గించిందని కూడా ఆయన ఆరోపించారు. సింగరేణిలో 49 శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వం ఈ అవినీతిపై మౌనంగా ఉండటం అనుమానాలకు తావిస్తోందని, సింగరేణిని ప్రైవేటీకరించేందుకు కాంగ్రెస్, బీజేపీలు కలిసి పనిచేస్తున్నాయని విమర్శించారు.



## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ భీమ అర్జున్ రెడ్డి ఇంట్లో మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించిన బిజెపి నాయకులు

**రాజేంద్రనగర్ ( బండ్లగూడ) జనవరి 25 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గం కిస్మత్పూర్ మాజీ సర్పంచ్ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు అన్నపురెడ్డి భీమార్జున్ రెడ్డి గృహంలో ఆదివారం నరేంద్ర మోడీ 130 వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి తూల్ల వీరేందర్ గౌడ్, బీజేపీ తెలంగాణ సంస్థగత ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్ తివారి, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, చేవెళ్ల పార్లమెంటు కన్వీనర్ మల్లా రెడ్డి, శేఖర్ ముదిరాజ్, శ్రీధర్ రెడ్డి ,మహేష్. సాయి, స్వామి పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు.



## అత్తాపూర్‌లోని శ్రీ సూర్య భగవాన్ స్వామిని దర్శించుకున్న కార్తీక్ రెడ్డి

**రాజేంద్రనగర్, జనవరి 25(ప్రభాత ఉదయం)**

రథ సప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని అత్తాపూర్‌లోని శ్రీ సూర్య భగవాన్ ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కిటకిటలాడింది.ఈ సందర్భంగా సూర్య భగవాన్‌కు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్‌పట్లోళ్ల కార్తిక్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ రథ సప్తమి ప్రాముఖ్యతను వివరించారు. ఈ ప్రత్యేక పూజల్లో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.రథ సప్తమి సందర్భంగాసూర్య భగవాన్ ఆశీస్సులతోప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని భక్తులు ఆకాంక్షించారు.

# ప్రజ సమస్యలు గాలికి.. కులసమీకరణకే ప్రాధాన్యం

## హైటెక్ సిటిలో ఆశావాహులు బ్రేక్ ఫాస్ట్ డిన్నర్ పార్టీలు

**శేరిలింగంపల్లి : జనవరి 25, (ప్రభాత ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నగారా మోగకముందే రాజకీయ వాతావరణం వేడెక్కింది. అభివృద్ధి మంత్రం కంటే అభ్యర్థుల ఎంపిక, కుల సమీకరణాలే ప్రధాన అజెండాగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రేస్ ఉన్న నాయకులు ప్రజా సమస్యలు గాలికి వదిలేసి కుల సమీకరణాకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ఇంకా వెలువడక ముందే శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్లలో రాజకీయ కోలాహలం మొదలైంది. నాయకులు ప్రజా సమస్యలను పక్కనబెట్టి, కేవలం ఓట్ల లెక్కలు, కుల సంఘాల మద్దతు కూడగట్టడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు.గత కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి గత ఐదు సంవత్సరాలనుండి ప్రజలలో ఉన్నప్పటికీ ఈమధ్య కాలంలో వచ్చిన హుడా కాలనీకి చెందిన బీజేవైఎం నాయకుడు యువతను సమీకరించడంతో పాటు" బ్రేక్ ఫాస్ట్ బాతా కాణి" డిన్నర్ పార్టీల పేరు దూసుకు పోతున్నాడు. ఇది గ్రహించి గత ఎన్నికల్లో పోటి చేసిన నాయకుడు ఆదివారం బ్రేక్ ఫాస్ట్ పార్టీ ఇచ్చి నాకే మద్దతు ఇవ్వాలని కోరినట్లు తెలిసింది. కొందరు నాయకులు రహస్య మంతనాలు జరుపుతున్నట్లు పుకార్లు సికార్లు కోడుతున్నాయి. ఆయాడివిజన్లలో ఇప్పుడు ఎక్కడ చూసినా అంతర్గత 'మీటింగ్'ల జోరు కనిపిస్తోంది. ఆశావాహులు ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌ల నుంచి అర్ధరాత్రి డిన్నర్ పార్టీలతో నాయకులు బిజీగా గడుపుతున్నారు. అయితే ఈ భేటీల ప్రధాన ఉద్దేశం డివిజన్ అభివృద్ధి కాదు, కేవలం టికెట్ వేట మద్దతు సేకరణకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం గమనార్హం.



**కుల సంఘాల చుట్టూ రాజకీయ ప్రదక్షిణలు**

ప్రతి రాజకీయ పార్టీలోనూ ఉన్న ఆయా కుల సంఘాల నాయకులను అభ్యర్థులు ప్రసన్నం చేసుకుంటున్నారు.

**వ్యక్తిగత ప్రయోజనాలతో ఎర**

అనుచరులకు పదవులు ఇస్తామని, వ్యక్తిగత లాభాలు చేకూరుస్తామని హామీలు గుప్పిస్తున్నారు.

ఒకే సామాజిక వర్గానికి చెందిన పలువురు నాయకులు వేర్వేరు పార్టీల నుండి టికెట్ ఆశిస్తుండటంతో కుల సంఘాల పెద్దలకు తలనొప్పిగా మారింది. ఎవరికి మద్దతు ప్రకటించాలో తెలియక వారు అయోమయంలో పడుతున్నారు.

అశావాహులు తను గెలిస్తే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలగురించి ప్రస్తావించకుండా వ్యక్తిగత ప్రయోజనం ఏం చేకూరుస్తారో వివరిస్తున్నారు.

శేరిలింగంపల్లి అంటేనే ఐటీ హబ్ కానీ ఇక్కడి లోపలి రోడ్లలో సమస్యలు అన్నీ ఇన్నీ కావు. ఓటర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై నాయకులు కనీసం నోరు మెదపడం లేదు.

**ట్రాఫిక్ నరకం**

గంటల తరబడి నిలిచిపోయే ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం ఏది? రోడ్లపై ప్రవహించే డ్రైనేజీ కొద్దిపాటి వర్షానికే చెరువులవుతున్న రోడ్లు, ఉప్పొంగుతున్న డ్రైనేజీలపై హామీలు నిల్. వీధి దీపాలు, విద్యుత్ కోతలు, తాగునీటి సమస్యలపై అభ్యర్థుల వద్ద స్పష్టమైన ప్రణాళిక లేదు. నాయకుల తీరు చూస్తుంటే ఓటర్లను కేవలం ఒక సంఖ్యగానే చూస్తున్నారని అర్థమవుతోంది. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కుల సంఘాలను వాడుకోవడం తప్ప, డివిజన్ భవిష్యత్తుపై విజన్ లేకపోవడం విచారకరం. ఓట్లు అడిగేందుకు వస్తున్న నాయకులను "మా సమస్యల సంగతేంటి?" అని ప్రశ్నించేందుకు ఓటర్లు సిద్ధమవుతున్నారు. కేవలం విందులు, వినోదాలతో ఓట్లు రాల్చుకోవాలని చూస్తున్న నాయకులకు ఈసారి సామాన్య ప్రజలు ఎలాంటి గుణపాఠం చెబుతారో వేచి చూడాలి. ఎన్నికల నగరా మోగకముందే ఆశావాహులు అంతర్గత హల్ చేస్తున్నారు.

## మున్సిపల్ ఎన్నికల

# దరఖాస్తుల స్వీకరణ:

**గద్వాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మలిచేటి రాజీవ్ రెడ్డి**

**గద్వాల్ ప్రతినిధి, జనవరి 25(ప్రభాత ఉదయం)**

రాబోయే మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల్ జిల్లా పరిధిలోని గద్వాల, అయిజ, వడ్డేపల్లి, అలంపూర్ మునిసిపాలిటీలలో వార్డు సభ్యులుగా పోటీ చేయడానికి ఆసక్తి ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మలిచేటి రాజీవ్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ గద్వాలలోని డీసీసీ కార్యాలయంలో ( ప్రజాబంగ్లాలో)ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా దరఖాస్తులు అందజేస్తామని ఆయన తెలిపారు.



దరఖాస్తుల స్వీకరణ, నమోదు కార్యక్రమం గద్వాలలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయం(ప్రజా బంగ్లా)లో నిర్వహించబడుతుందని, మునిసిపల్ ఎన్నికల్లో పోటీ చేయదలచిన ఆశావహ అభ్యర్థులు తప్పనిసరిగా వ్యక్తిగతంగా హాజరై, తమ పేరు, పూర్తి వివరములు నమోదు చేసుకుని దరఖాస్తు తీసుకోగలరు.స్థానిక సంస్థల ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రాధాన్యతతో పరిగణిస్తోందని, పార్టీ బలోపేతమే లక్ష్యంగా ఈ ప్రక్రియ చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లగల సామర్థ్యం, సేవాభావం, ప్రజల్లో విశ్వసనీయత కలిగిన అర్హులైన నాయకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజీవ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ అంశాన్ని అత్యంత ముఖ్యమైనదిగా పరిగణించి, జిల్లా వ్యాప్తంగా ఉన్న నాలుగు మునిసిపాలిటీలకు చెందిన ఆశావహ అభ్యర్థులు వెంటనే స్పందించి, డీసీసీ కార్యాలయంలో హాజరై తమ పేరు, పూర్తి వివరములు నమోదు చేసుకుని దరఖాస్తులు పొందగలరని ఆయన విజ్ఞప్తి చేశారు.



## అవభృత స్నానంతో ముగిసిన శ్రీఆంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవాలు

**గద్వాల ప్రతినిధి, జనవరి 25 (ప్రభాత ఉదయం)**

ధరూర్ మండలంలోని పెద్ద చింతరేవుల గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజైన ఆదివారం స్వామివారి అవభృత స్నానం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవమూర్తులను మంగళవాయిద్యాల నడుమ పల్లకీలో కృష్ణానదీ ఘాట్‌కు తీసుకెళ్లారు.. ఆలయ ధర్మకర్త గిరిరావు, ఆలయ ప్రధాన అర్చకులు భీంసేననా చారి జోషి, శ్రీకాంత్ జోషీ, ఆలయ ఈఓ కవిత, సిబ్బంది,, భక్తులు ఆంజనేయ స్వామి స్మరణ చేస్తూ ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. కృష్ణానదీ ఘాట్‌కు చేరాక స్వామి ఉత్సవమూర్తులను కృష్ణానదిలో అవభృత స్నానం చేయించారు. అక్కడి నుంచి ఊరేగింపుగా తిరిగి ఆంజనేయస్వామి దేవాలయానికి తీసుకొచ్చి ధ్వజావరోహణం చేయడంతో ఉత్సవాలు పరిసమాప్తమయ్యాయి.



## మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ కళాకారుల కోసం

# నా సొంత నిధులతో భవన నిర్మాణం

**ఎమ్మెల్యే నవీన్ యాదవ్.**

**యూనియన్ కళాకారుల భవన నిర్మాణం కోసం భూమి కేటాయించేందుకు మంత్రి వివేక్ తో మాట్లాడి పనులు చేపడతాం:కార్పొరేటర్ సీఎన్ రెడ్డి.**

**మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్టుల కోసం తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది:ఎమ్మెల్యే నవీన్ యాదవ్**



**హైదరాబాద్,జనవరి 25(ప్రభాత ఉదయం):**

తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలకు నా వంతు సహాయ సహకారాలు అందించడానికి నేనెప్పుడూ ముందుంటానని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ హామీ ఇచ్చారు.ఆదివారం తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ సర్వసభ్య సమావేశం మోతి నగర్ కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహించిన్న దానికి ముఖ్య అతిథిగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్,రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి విచ్చేశారు.అనంతరం తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ కళాకారుల యూనియన్ అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ..యూనియన్ కళాకారుల అభివృద్ధి కోసం,వారికున్న ఇబ్బందులను సావధానంగా విని యూనియన్ కు ఉన్న సమస్యలను సభ వేదికగా ప్రసంగించారు.అంతేకాకుండా యూనియన్ కు సొంత స్థలము కేటాయించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని భవన నిర్మాణానికి ఎమ్మెల్యే సహకారం ఎంతో ముఖ్యమని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ..తెలంగాణ మూవీ, టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పరిష్కరించడం జరుగుతుందన్నారు.దీంతోపాటు కళాకారుల కోసం పక్క భవన నిర్మాన కోసం స్థలం కేటాయించి నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు.దాంతోపాటు భావన నిర్మాణానికి సొంత విరాళాన్ని ఇస్తానని సభాముఖంగా ఆయన తెలిపారు.అందుకు యూనియన్ సభ్యులు హర్షద్వానాలు వ్యక్తం చేశారు.అనంతరం రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి మాట్లాడుతూ..మీ యూనియన్ అభివృద్ధి కోసం సొంత స్థలం కోసం కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.ఈ విషయంపై సర్వే చేయించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో ప్రెసిడెంట్ రాజశేఖర్ జనరల్ సెక్రెటరీ నూకరాజు,ఆల్ కమిటీ చైర్మన్ నందూరి రాము,ఎస్ఆర్ఎస్ ప్రసాద్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రాథోడ్,ఆర్గనైజ్ సెక్రెటరీ కేపీ రెడ్డి,జాయింట్ సెక్రెటరీ రామ్మోహన్,జాయింట్ సెక్రెటరీ రజిని,శ్రీకాళ,ఈసీ కమిటీ సభ్యులు సౌదామిని,మాధురి,పద్మ,నాగమణి,వర్షిత,మలాది కుటుంబ శర్మ,వాలి సత్య ప్రకాష్,సంజీవరావు,అకెళ్ళ గోపాలకృష్ణ,ర్యాలీ మోహన్ రావు,వెంకటేశ్వరరావు,పిఆర్ఓ గోంగూర శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు



మద్యం సేవించిన వారిన తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

## సైబరాబాద్ మద్యం సేవించి వాహనం నడిపిన 296 మందిపై కేసులు

**శేరిలింగంపల్లి : జనవరి 25, (ప్రభాత ఉదయం)**

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మద్యం సేవించి వాహనాల నడుపుతున్న 296 మందిపై కేసు నమోదు చేసినట్లు ట్రాఫిక్ డిసిపి సాయి మనోహర్ తెలిపారు. వీకెండ్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేసినట్లు వివరించారు. డ్రైవ్‌లో మొత్తం 231 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వీరిలో 231 ద్విచక్ర వాహనదారులు, 17 ఆటోలు, 47 కార్లు, 01 హెవీ వాహనదారులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు ట్రాఫిక్ పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని డీసీపీ పునరుద్ఘాటించారు. వీరిలో ఐదుగురికి జరిమానా తోపాటు జైలు శిక్ష, 08 మందికి జరిమానా సోషల్ సర్వీస్, 202 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ డీసీపీ తెలిపారు.



## పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించే విధంగా శిక్షణ

**జిల్లా బీసీ అభివృద్ధి అధికారి అక్బర్ పాషా**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 25(ప్రభాత ఉదయం)**

రాబోయే పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేలా క్రమశిక్షణతో చదువుకోవాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి అక్బర్ పాషా విద్యార్థులకు తెలిపారు. శనివారం ఎర్రవల్లి మండలం ధర్మవరం గ్రామంలోని బీసీ బాయ్స్ హాస్టల్,మానవపాడు మండలంలోని మనోపాడు లోని ప్రభుత్వ హాస్టల్,వడ్డెపల్లి మండలంలోని శాంతినగర్ బీసీ బాయ్స్ హాస్టల్ మరియు బీసీ బాయ్స్ హాస్టల్ అయిజలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టళ్లలోని విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా పరిస్థితులు, సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే వంటగదులు, హాస్టల్ ప్రాంగణాలను పరిశీలించగా,అవి పరిశుభ్రంగా , చక్కగా నిర్వహించబడుతున్నట్లు గమనించారు.విద్యార్థులను రాబోయే ఎస్సెస్సీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేలా క్రమశిక్షణతో చదువుకోవాలని ప్రోత్సహించారు. తుది పరీక్షలు పూర్తయ్యే వరకు స్టడీ అవర్స్‌ను సక్రమంగా అమలు చేయాలని, విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత హాస్టల్ వెల్ఫేర్ అధికారులకు సూచనలు ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు పూర్తి స్థాయిలో వినియోగించుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సౌత్ జోన్ ఛాంపియన్షిప్ ఎంపికైన క్రీడాకారుని సన్మానించిన గద్వాల్ ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి, జనవరి 25 (ప్రభాత ఉదయం)**

సౌత్ జోన్ అండర్-14 ఛాంపియన్షిప్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అండర్-14 జట్టుకు గద్వాల్ క్రీడాకారుడు పెద్దపల్లి వెంకట సాయి సాగర్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఆదివారం గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క్రీడాకారుడు పెద్దపల్లి వెంకట సాయి సాగర్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సన్మానించారు. అదే విధంగా జిల్లా స్కూల్ స్థాయి క్రికెట్ పోటీలు విజయం సాధించిన కార్తీక్ కు ఎమ్మెల్యే శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గద్వాల జిల్లాలో క్రీడాకారులకు కొదవలేదని, సౌత్ జోన్ అండర్ 14 కు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులు చిన్న వయస్సులో చదువుతోపాటు క్రీడారంగంలో కూడా ప్రతి ఒక్కరూ నైపుణ్యత పొంది ఉండాలని అన్నారు.ప్రతి విద్యార్థి క్రీడాకారులను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో క్రికెట్, కబడ్డీ, ఫుట్బాల్ వాలీబాల్, వివిధ క్రీడలలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్రస్థాయి జాతీయస్థాయి అంతర్జాతీయ స్థాయి క్రీడలలో ఎంపిక కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాబర్, నాయకులు అజయ్, ప్రదీప్ , క్రికెట్ కోచ్ శ్రీను, పట్వారీ వెంకటేష్ , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరుకు ఎపిక్ కార్డును అందచేస్తున్న అదనపు కలెక్టర్ బెన్షలోమ్

**జనగామలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు**

**ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలి**

**అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 25 (ప్రభాత ఉదయం):**




ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కును ఓటర్లు తప్పక వినియోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ అన్నారు 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని... కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బెన్ షాలోమ్ ముఖ్య అతిథిగా హాజరయ్యి ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు.భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ సందేశం వినిపించిన అనంతరం అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ మాట్లాడుతూ. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావాలని సూచించారు. రాజ్యాంగం ద్వారా వచ్చిన ఓటు హక్కు ప్రజాస్వామ్య పరిరక్షణకు పునాదిగా నిలుస్తోందని గుర్తు చేశారు. ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఎన్నికల సంఘం పకడ్బందీగా ఎన్నికలు జరిపిస్తోందని, ప్రతీసారి వినూత్న పద్ధతులను ప్రవేశపెడుతూ ప్రజలలో చైతన్యాన్ని పెంపోందిస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే ఈసారి మై ఇండియా – మై ఓటు నినాదంతో ఓటర్లను చైతన్య పరుస్తోందని అన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో మనకు నచ్చిన నాయకులను ఓటు ద్వారా ఎన్నుకునే అవకాశం కేవలం ఓటు హక్కు ద్వారానే సాధ్యమని సూచించారు. పలు దేశాలలో ఓటింగ్ లేకుండా నియంతృత్వ పాలన జరుగుతోందని, అందుకు భిన్నంగా అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైనప్పటికీ భారత దేశంలో స్థానిక సంస్థలు మొదలుకుని పార్లమెంటు వరకు క్రమం తప్పకుండా పకడ్బందీగా ఎన్నికలు జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో, మంచి పాలకులను ఎన్నుకోవడంలో ప్రతి ఓటూ ఎంతో కీలకమైనదని అదనపు కలెక్టర్ సూచించారు. అప్పుడే ప్రజాస్వామ్యం మరింతగా పరిఢవిల్లుతుందని సూచించారు.ఈ సందర్భంగా ఎన్నికల్లో క్రమం తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకుంటున్న సీనియర్ సిటిజన్లను, కొత్తగా నమోదైన యువ ఓటర్లను జిల్లా యంత్రాంగం తరపున జ్ఞాపికలు బహూకరించి సత్కరించారు. నియోజకవర్గాల వారీగా ఉత్తమ సేవలు అందించిన బిఎల్ఓ పర్యవేక్షకులు, బ్లాక్ లుతో పాటు వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు ప్రదానం చేశారు.అలాగే 18 సంవత్సరాలు నిండిన నూతన ఓటర్లకు ఎపిక్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, గోపిరాం, ఎన్నికల శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం ద్వారా పేదలకు సేవలందించడం అభినందనీయం

**మాజీ వార్డు కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి**

**పటాన్ చెరు, జనవరి 25 (ప్రభాత ఉదయం):**



ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు సేవలందించడం అభినందనీయమని బొల్లారం డివిజన్ మాజీ వార్డు కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ లో శుభకర ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. బాలాజీ నగర్ గణేష్ మండపం దగ్గర శుభకర ఆసుపత్రి ఏర్పాటు చెసిన ఉచిత వైద్య శిబిరానికి కాలనీ వాసులు, పేదలు చాలామంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య సేవలు పొందారు. ఈ సందర్బంగా బాలాజీ నగర్ మాజీ వార్డు కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి హాజరై శుభకర ఆసుపత్రి వైద్య సిబ్బందితో కలిసి ముందుగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చెసిన శుభకర ఆసుపత్రి డాక్టర్స్ రమేష్ ఎంబిబిఎస్,ఎండీ మరియు నాయక్ ఎంబిబిఎస్,వైద్య సిబ్బందిని అభినందినించారు. పేద ప్రజల కోసం వైద్య శిబిరం ఏర్పాటు చెసిన శుభకర ఆసుపత్రి యాజమాన్యనికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రతియొక్కరు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ సందర్బంగా వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రతిఒక్కరికి వైద్య సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యం పట్ల పాటించాల్సిన పలు సూచనలు చేసారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, స్థానికులు దమ్మేయా నాయుడు, చంద్రారెడ్డి, సందీప్ రెడ్డి, శ్రీహరి,రాజు, మల్లేష్, రవీందర్ రెడ్డి, సోను, సమీర్, సింహాచలం, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



ఉపముఖ్యమంత్రిని కలిసిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన పలు సంఘాల నాయకులు

**జనగామ జిల్లా ప్రతినిధి జనవరి 25 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను దళిత సేన జాతీయ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘం నాయకులు ఆదివారం హైదరాబాదులోని ప్రగతి భవన్ లో మర్యాద పూర్వకంగా కలిసి మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ ఎస్టీ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి పరిష్కరించడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సేన జాతీయ అధ్యక్షుడు, గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు గ్రహీత డాక్టర్ జెబి రాజు, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్.అవిలయ్య, ఉపాధ్యక్షుడు బి.చెన్నయ్య, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లిగాడు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

**గద్వాల ప్రతినిధి,జనవరి 25 (ప్రభాత ఉదయం)**

ధరూర్ మండలం పెద్ద చింతరేవులలో గల శ్రీ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ బాసు హన్మంతు నాయుడు, సీనియర్ నాయకులు గాజులపాడు రాఘవేంద్ర రెడ్డి, తదితరులు శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారిని శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా బాసు హన్మంతు నాయుడు మాట్లాడుతూ...శ్రీ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామాలలో పండగ వాతావరణం నెలకొన్నది అని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా శ్రీ అంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు.శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ మరియు పెద్ద చింతరేవుల గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో,పాడిపంటలతో,సుఖ సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జి.రాఘవేంద్ర రెడ్డి, అల్లాపాడు ప్రతాప్, బీచుపల్లి,ముని రెడ్డి,వెంకటేష్ నాయుడు,చక్రిధర్ రెడ్డి,పూడూరు ఈశ్వర్,జాంపల్లి భరత్ సింహారెడ్డి, తిమ్మప్ప గౌడ్,ముని మౌర్య,పూడూరు రఘు నాయుడు,డ్యాం శీను,ఆంజనేయులు,లక్ష్మారెడ్డి,ఆనంద్,రాముడు,ధరూర్ రాము,రమేష్, నరసింహులు, రవి,వీరేష్,కృష్ణ, రాజు,మోహన్,నాగరాజు,వెంకటేష్, నరసింహా,గోవిందు, ప్రహ్లాద్,రాముడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సరస్వతీ దేవి మండపంలో కార్మిక నాయకుడు వరప్రసాద్ రెడ్డి ప్రత్యేక పూజలు

**పటాన్ చెరు, జనవరి 25 (ప్రభాత ఉదయం):**

వసంత పంచమి వేడుకలను పురస్కరించుకొని బొల్లారం డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన సరస్వతీ దేవి మండపాన్ని సందర్శించి ఆదివారం రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతీ దేవి కృపాకటాక్షాలు అందరికీ సిద్ధించాలని ఆకాంక్షించారు. విద్యతోనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు అన్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులను మండప నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, యువజన నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి, లక్కన్ సింగ్, జితేందర్, ఉమాకాంత్, భక్తులు పాల్గొన్నారు

## సూర్య దేవుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి: నీలం మధు ముదిరాజ్

**సంగారెడ్డిలో ఘనంగా రదసప్తమి వేడుకలు..**

**పటాన్ చెరు, జనవరి 25 (ప్రభాత ఉదయం):**



ప్రత్యక్ష దైవం సూర్య భగవానుని ఆశీస్సులు తమపై ఉండాలని ప్రజలు రథసప్తమి రోజున భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం రథసప్తమి సందర్భంగా సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి నియోజకవర్గం ఫసల్వాది గ్రామ పరిధిలోని శ్రీ జ్యోతిష్వరస్తు విద్యాపీఠంలో బ్రహ్మశ్రీ డా, మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో నిర్వహించిన పాపనాశ రథసప్తమి వ్రతక్రతువు పూజా కార్యక్రమంలో నీలం మధు పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు, ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఆడపడుచులు ఇంత పెద్ద సంఖ్యలో హాజరై వ్రతంలో పాల్గొనడం సంతోషకరం అన్నారు, ఈ రథసప్తమి భక్తుల జీవితాలలోకి వెలుగులు తేవాలని, ప్రజల పాపాలు తొలిగిపోవాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో నాయకులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

## సమ్మక్క-సారలమ్మ తల్లులు ఆదివాసీ ప్రజల ఆరాధ్య దేవతలు

**పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,**

**టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 25(ప్రభాత ఉదయం):**

ములుగు జిల్లా లోని మేడారం సమ్మక్క సారక్క జాతర సందర్భంగా ముందస్తుగా ఆదివారం పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మేడారం చేరుకొని సమ్మక్కఉసారలమ్మ తల్లులకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించి, అమ్మవార్లను భక్తిపూర్వకంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించగా, ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది..మార్గమధ్యంలో ఉన్న ములుగు గట్టమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.సమ్మక్కఉసారలమ్మ తల్లులు ఆదివాసీ ప్రజల ఆరాధ్య దేవతలేనని, కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకలని పేర్కొన్నారు. తల్లుల ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ముఖ్యంగా పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ప్రార్థించినట్లు తెలిపారు..మేడారం జాతర ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పండుగగా నిలిచిందని, రాష్ట్ర ప్రభుత్వం ఈ పవిత్ర క్షేత్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని అన్నారు. భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు 9తీసుకుంటామని, సంప్రదాయాలు, ఆదివాసీ సంస్కృతిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ అధికారులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..




## ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలి

**ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయం**

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, జనవరి 25 (ప్రభాత ఉదయం)**

మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు నిర్వహించుకుని వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యంగా ఉండగలుగుతారని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. బాలాజీ నగర్ డివిజన్, కైతలాపూర్ రాఘవేంద్ర సొసైటీ కమ్యూనిటీ హాల్లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ జిట్టా రమ్యకృష్ణ, సునీల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం, వసుంధర ఆస్పటల్ వారి సహకారంతో హెల్త్ క్యాంప్ కార్యక్రమానికి కుకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం బస్తీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బండి రమేష్ కి బస్తీ సభ్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తూము మనోజ్, రాఘవేంద్ర సొసైటీ అధ్యక్షురాలు కైలా, యూత్ కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా సుశీల్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు మహేష్, బస్తీ సభ్యులు రూప, స్వామి గౌడ్, బీరప్ప, లక్ పతి, వెంకటేష్, సతీష్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యుఐ నాయకులు పాల్గొన్నారు.



## గ్యార్మీ వేడుకల్లో పాల్గొన్న మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్

**కూకట్ పల్లి, జనవరి 25 (ప్రభాత ఉదయం)**

కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ చౌరస్తా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం కూకట్ పల్లి ఐడియల్ చెరువు వద్ద నిర్వహించిన గ్యార్మీ వేడుకలకు మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తూము మనోజ్, గౌస్, సమీర్, అహ్మద్, ఆమేర్, అఫ్రోజ్, నాని, అన్సూ, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం వల్లనే అందరూ సమానులు అయ్యారు:ఈటెల రాజేందర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ సర్కిల్ ) జనవరి 25 ( ప్రభాత ఉదయం)**




భారత రాజ్యాంగం వల్లనే సామాన్యులు చట్టం ముందు సమానులయ్యారని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఘట్కేసర్ లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకెళ్లడానికి 250వవారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, విశిష్ట అతిథులుగా పద్మశ్రీ నర్రా రవి కుమార్ స్థాపకుడు, ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ జాతీయ అధ్యక్షుడు డిఐసిసిఐ డిక్కీ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం సామాన్య ప్రజలను సైతం చట్టం ముందు సమానులంగా చేసిందని అన్నారు. భారతదేశాన్ని ఒక గొప్ప రాజ్యంగా రూపకల్పన చేసిన మహానేత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. అనేక విధాలైన వైవిధ్యాలతో కులాలు మతాలు వర్గాలతో నిండిపోయిన దేశం మనదని గుర్తు చేశారు. ఈ సమస్త అంశాలను సమగ్రంగా దృష్టిలో పెట్టుకొని ప్రపంచంలో ఎక్కడా కనిపించని విధంగా సమానత్వం ఆత్మీయత మానవత్వం నిండిన రాజ్యాంగాన్ని రూపొందించిన ఘనత ఆ మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కే చెందుతుందని కొనియాడారు. ప్రబుధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను ప్రతిష్ఠించి ఆయన జయంతులు, వర్ధంతులకే పరిమితం కాకుండా నిత్యపూల కార్యక్రమాన్ని నిర్వహించడం నిజంగా అభినందనీయమైన విషయం అన్నారు. పద్మశ్రీ నర్రా రవికుమార్, అరుణ్ కుమారిణి ఆహ్వానించారని చెప్పారు. సంవత్సరాలు గడిచినా కూడా ఆయన వివిధ కులాల ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న వ్యక్తి. భవిష్యత్తులో కూడా ఆయన ఆలోచనా విధానాన్ని మనమంతా కలసికట్టుగా ముందుకు తీసుకెళ్లాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పద్మశ్రీ నర్రా రవికుమార్ మాట్లాడుతూ ప్రబుద్ధ భారత అంతర్జాతీయ ఆధ్వర్యంలో గత 18 సంవత్సరాలుగా ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ప్రతిరోజూ నిత్యపూలమాల కార్యక్రమం నిర్వహిస్తున్నాం అని అన్నారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని, ఉభయ తెలుగు రాష్ట్రాలలో 100కు పైగా ప్రాంతాల్లో నిత్యపూలమాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏనుగు సుదర్శన్ రెడ్డి మాజీ ఎంపీపీ, బీజేపీ ఇంచార్జి మేడ్చల్ నియోజకవర్గం, మేకల దాస్(అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు, డాక్టర్ మీసాల మల్లేష్ ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు, కె మహిపాల్ రెడ్డి ఘట్కేసర్ బీజేపీ అధ్యక్షులు, బీజేపీ జిల్లా నాయకులు విక్రమ్ రెడ్డి, కాలేరు రామోజీ, నర్సింగ్ రావు ఘట్కేసర్ మాజీ ఎంపీటీసీ నర్సింగ్ రావు, ఎన్ఎఫ్‌సీ నగర్ మాజీ సర్పంచ్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.



## రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి చేసిన సేవలు మరువలేనివి

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( మల్లాపూర్ డివిజన్ ) జనవరి 25 ( ప్రభాత ఉదయం)**

భారతదేశ స్వాతంత్ర్యం కోసం రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి చేసిన సేవలను మరువలేమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మల్లాపూర్ డివిజన్ ఎలిఫెంట్ సర్కిల్ సమీపనా రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డిలతో కలిసి రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సమాజ సేవకుడిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. వారి ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ రెడ్డి సంఘం ప్రధాన కార్యదర్శి దోమ శ్రీనివాస్ రెడ్డి, కోదండం ధర్మారెడ్డి, ముత్యంరెడ్డి, కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, శైలేష్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, సోమిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, దేవి రెడ్డి రంగారెడ్డి, నరేందర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## సమ భావాన్ని పెంపొందించడంలో పాస్టర్ల పాత్ర గణనీయమైనది: ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) జనవరి 25 ( ప్రభాత ఉదయం)**

సమ భావాన్ని పెంపొందించడంలో చర్చిలలో హాస్టల్లో పాత్ర గణనీయమైనదని మల్కాజిగిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని విబిఆర్ కాలనీ, రోడ్ నెంబర్ 3, పాత అల్వాల్ మైఖేల్ మాన్షన్ లో గల హోలీ ట్రినిటీ యునైటెడ్ చర్చ్ మిషనరీ ప్రథమ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజీగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం కేకును అందరికీ పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సమ భావాన్ని పెంపొందించడంలో చర్చిలలో పాస్టర్ల పాత్ర గణనీయమైనదని అన్నారు. చర్చి నిర్వాహకులు, పాస్టర్లు క్రైస్తవ సోదర సోదరీమణులకు అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో శాంతి, సౌహార్దం సర్వమత సమభావాన్ని పెంపొందించడంలో చర్చిలు కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చర్చి నిర్వాహకులు పాస్టర్ మైఖేల్, లియోనార్డ్ , పాస్టర్లు ఆనంద్, సాల్మన్, దినకరన్, బీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, లక్ష్మణ్ యాదవ్, అరుణ్ రావు, పవన్, శరణ్ గిరి, రేవంత్ రెడ్డి, మహేష్, రాజు, రమేష్, పార్టీ కార్యకర్తలు క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లమ్మ చెరువు వలన దోమలతో బెంబేలెత్తుతున్న స్థానిక ప్రజలు

**దోమలవలన మలేరియా, డెంగ్యూతో రోగాల బారిన పడుతున్నాం**

**డ్రోన్ సహాయంతో చెరువు పరిసర ప్రాంతాలలో దోమల నివారణ చర్యలు చేపట్టిన కాలనీవాసులు**

**కూకట్ పల్లి, జనవరి 25 (ప్రభాత ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు పై స్థానికంగా ఉన్న కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు దోమలపై దండయాత్రను ప్రకటించారు. దీనిలో భాగంగా సొంత ఖర్చులతో చెరువు పరిసరాలు మొత్తం డ్రోన్ సహాయంతో నివారణ చర్యలను చేపట్టారు. భవ్యాస్ తులసి వనం, నవోదయ కాలనీ, మాధవి నగర్, జయనగర్, రామ్ కి విల్లాస్, శిల్పా బృందావనం కాలనీలో ఉండే ప్రజలందరూ జేఏసీగా ఏర్పడి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం అయితే చాలు విపరీతంగా ఇండ్లలోకి చేరి దోమలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, డెంగ్యూ మలేరియా వ్యాధులు ఎక్కువ అవుతున్నాయని అన్నారు. అధికారులకు ఎంత చెప్పినా పట్టించుకోవడంలేదని అనేక ఫిర్యాదులు చేస్తే చెరువులోకి మురుగునీరు రాకుండా చేశారే తప్ప దోమల నివారణ చేయకుండా వదిలేశారని అందుకనే తమందరం కలిసి జేఏసీగా ఏర్పడి సొంత నిధులతో ఈ చర్యలు చేపట్టామని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఈ చెరువు అభివృద్ధి చేసేందుకు సి.ఎస్.ఆర్ కింద భవ్యస్ ఆనంద్ ప్రసాద్ సిద్ధంగా ఉన్నారని, సరైన బౌండరీలను ఏర్పాటు చేసి వారికి అప్పగిస్తే తన సొంత నిధులతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారని కాలనీ అసోసియేషన్ సభ్యులు వెల్లడించారు.

## ఈనెల 28న వయోమిత్ర ప్రకృతి వైద్య శిబిరం న్యాచురోపతి , యోగా: డాక్టర్ సులేఖ



**గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 25 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ యోగాధ్యయన పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీన వయోమిత్ర ప్రకృతి వైద్య శిబిరం న్యాచురోపతి , యోగా శిబిరం నిర్వహిస్తున్నట్లు జోగులాంబ గద్వాలఏరియా ఆసుపత్రి ఆయుష్ విభాగము వైద్యురాలు డాక్టర్ సులేఖ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని ఏరియా ఆసుపత్రి లో నిర్వహిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.



## సెయింట్ మేరీస్‌లో ఘనంగా జరిగిన పాఠశాల వార్షికోత్సవం

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 25(ప్రభాత ఉదయం)**

జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్ నందు గల సెయింట్ మేరీస్ పాఠశాలలో ముప్పైఆరవ పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా శనివారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ శాసన సభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు కష్టంతో కాకుండా ఇష్టంగా చదివితేనే అనుకున్న లక్ష్యాలు నెరవేరుతాయని ఇప్పటినుండే విద్యార్థులు ఒక గోల్ పెట్టుకొని ఇప్పటి నుండే సాధన చేయాలని, ఈ రోజుల్లో చదువుకున్నవారికి ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని చిన్నారులందరూ అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలని కలలు కనాలి కానీ వాటిని సాకారం చేసుకోవాలన్నారు. పిల్లలందరూ స్నేహ భావాన్ని ప్రేమభావాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వారి బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు . ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి. ఇందులో శంభాజీ మహారాజ్ చరిత్రను తెలిపే దృశ్య రూపకం చావా , కాశ్మీర్ ఉగ్రవాద దాడికి ప్రతీకార చర్యగా ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్, నాన్న గొప్పతనాన్ని తెలిపే సెంటిమెంట్ నాన్నకు ప్రేమతో దృశ్యరూపకం, గర్బా డ్యాన్స్ , రోబో డ్యాన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తుమ్మ శ్రీలత రెడ్డి , ప్రిన్సిపాల్ జైమోన్ థామస్, కవి , వ్యాఖ్యాత, ఉపాధ్యాయుడు, పాఠశాల పిఆర్ఓ. రంగరాజు ప్రసాద్, సరిత , రామేశ్వర్, మైకేల్ , షాలిం , శైలజ లు కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. కార్యక్రమం లో జైపాల్ రెడ్డి, రాజిరెడ్డి, నర్మద , ప్రమీల, గుణవర్ధన్, సంపత్, క్రాంతి, రమేష్ , పృథ్వీ సాగర్, రాజు , నరసింహా, శ్రీధర్ , నరేష్ డేవిడ్ , జోసెఫ్ , నదీం , లింగస్వామి , రమేష్ బాబు , జాన్సన్, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జనగామకు రానున్న ప్రముఖ గాయకుడు రాం మిర్యాల

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 25 (ప్రభాత ఉదయం):**



జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రత్యేక శ్రద్ధ తో అభివృద్ధి జరిగిన బతుకమ్మ కుంట లో ప్రముఖ గాయకుడి తో నేడు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి.నిర్వీ శికార, ఏరో విల్లాస్ సంస్థ ప్రతినిధులు ముందు కు వచ్చి కొత్తగా ప్రారంభం అయిన బతుకమ్మ కుంట గాయకుడు రాం మిర్యాల చే ప్రత్యేక ప్రోగ్రాం ను ఏర్పాటు చేసారు.నేడు (సోమవారం ) సాయంత్రం 6 గంటలకు జరిగే ఈ ప్రోగ్రాం కి పట్టణ ప్రజలు ఉచితం గా రావచ్చని.. ఎలాంటి ఎంట్రీ ఫీ లేదని.పట్టణ ప్రజలు సాయంత్రం 5.30 గంటల వరకు చేరుకోని.. రాం మిర్యాల గానామృతాన్ని ఆస్వాదించాలని సంస్థ ప్రతినిధులు కోరారు.



## ప్రజా అవసరాల కోసం వదిలిన స్థలాన్ని ఆక్రమిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

**కూకట్ పల్లి, జనవరి 25 (ప్రభాత ఉదయం)**

ప్రజల ఉపయోగం కోసం వదిలిన ప్రతి గజం స్థలాన్ని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంటుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని వసంత నగర్ డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్ లో కబ్జాకు గురైన సుమారు ఎకరం స్థలాన్ని హైడ్రా గత శుక్రవారం తిరిగి స్వాధీనం చేసుకుంది. గత ప్రభుత్వంలోని నాయకులు, కొంతమంది గుండాలు పార్కు స్థలాన్ని కబ్జా చేసి రూములు వేసి దొంగ డాక్యుమెంట్లు సృష్టించారు. దీనిపై కాలనీవాసులు ఎన్నిసార్లు గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. ఈ సమస్యను స్థానికులు రమేష్ కి విన్నవించడంతో ఆయన సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే పార్కు స్థలాన్ని కాపాడాలని అధికారులను ఆదేశించడంతో హైడ్రా చర్యలు తీసుకుని కబ్జాలను తొలగించి స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేయడం జరిగింది. దీనిపై స్థానికుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. ఆదివారం పార్క్ వద్ద సమావేశం ఏర్పాటు చేసి రమేష్ ని ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. పార్కు స్థలాన్ని రక్షించేందుకు తమకు అండగా నిలిచినందుకు అభినందించారు. కాలనీలోని మౌలిక సమస్యలను వారు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీంతోపాటు 94 ఎకరాల గోపాల్ నగర్ లేఔట్ లో ఉండాల్సిన మరో రెండు పార్కు స్థలాలు సైతం కబ్జాకు గురి అయ్యాయని వాటిని కూడా హైడ్రా సహాయంతో తొలగించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ స్థలాలు, పార్కులు, చెరువులు, కుంటలు కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఇందుకు నల్లచెరువు, సున్నం చెరువు సాక్ష్యం అన్నారు. అంతకు ముందు కెపిహెచ్బి కాలనీ సిక్స్త్ పేస్ పరిధిలోని అబ్దుల్ కలాం పార్కును రమేష్ స్థానికులతో కలిసి సందర్శించారు. పార్కును పరిశీలించి అక్కడ అవసరమైన ఏర్పాట్లను చేస్తామని హామీ ఇచ్చారు. పార్కు నిర్వాహకులను అభినందించారు. స్థానిక కాంగ్రెస్ నాయకుడు వినోద్ ఆయా పార్కుల్లో ప్రజలు కూర్చునేందుకు సిమెంట్ బల్లలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, ప్రవీణ్ కుమార్, అప్పారావు, గంధం రాజు, చవ్వ శ్రీనివాస్, వినోద్ కుమార్, కిల్లరి శ్రీనివాస్, అరవింద్ రెడ్డి, రామారావు, రాజుగారు, సంధ్యా, రజిత, గోపాల్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ చైతన్య, శివారావు, సునీల్ రెడ్డి, కిరణ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## మల్లిఖార్జున స్వామి కృపా కటాక్షం, ఆశీస్సులు అందరిపైనా ఉండాలి: ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, జనవరి 25 (ప్రభాత ఉదయం)**

పటాన్ చెరు నియోజకవర్గం ముత్తంగి డివిజన్ పరిధిలోని వెలిమలలో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, జాతరలో పాల్గొని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డితో పాటు హాజరైన మాజీ కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, కొమరయ్య, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, అంజయ్య యాదవ్, రాజ్ కుమార్, సీనియర్ నాయకులు, కురుమ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




## గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా కలెక్టర్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఎన్నికల పురస్కారం**

**ఎన్నికల శిక్షణ, సామర్థ్య పెంపు విభాగంలో అవార్డుకు ఎంపిక**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 25(ప్రభాత ఉదయం):**

16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని 2025 సంవత్సరానికి గాను ఎన్నికల నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన అధికారుల జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి శనివారం ప్రకటించారు..ఇందులో జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ 'శిక్షణ, సామర్థ్య పెంపు' (ట్రైనింగ్ అండ్ కెపాసిటీ బిల్డింగ్) విభాగంలో ఈ అవార్డును దక్కించుకున్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన రాష్ట్రస్థాయి వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర గౌరవ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు.జనగామ జిల్లాకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు రావడం పట్ల జిల్లా అధికారులు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608